క్లుప్తంగా

మంత్రిని కలిసిన వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్



బచ్చన్నపేట: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేశ్ బుధవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్, ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఎన్నిక



ధనుంజయగౌడ్, రాజేశ్వర్‌రెడ్డి
అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు

జఫర్‌గఢ్: మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో మల్లికార్జున ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడిగా పులి ధనుంజయగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. బుధవారం నిర్వహించిన ఆటో యూనియన్ కార్యవర్గ ఎన్నికకు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా, అధ్యక్షుడిగా పులి ధనుంజయగౌడ్ ఉపాధ్యక్షుడిగా మినుకురి రాజేశ్వర్‌రెడ్డితోపాటు తదితరులు ఎన్నికయ్యారు.

నియామకం



సంగి రాజు

దేవరుప్పుల: బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా పెద్దమడూరుకు చెందిన సంగి రాజును నియమించినట్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు జంగా రాజా వెంకట నరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధికార ప్రతినిధిగా నియమించినందున పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియమకానికి సహకరించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్ గౌడ్, మండల అధ్యక్షుడు కాసాని సత్తయ్య, చింత సృజన్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పింఛన్లు పెంచాలి



పాలకుర్తి: ఎన్నికల సమయంలో దివ్యాంగులకు ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట వారు బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం నాయకుడు దిండిగాల వెంకన్న మాట్లాడుతూ ఏపీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దివ్యాంగులకు ఇచ్చిన హామీని నెరవేర్చారని, తెలంగాణలో కూడా ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ వేణుకు వినతి పత్రం సమరించారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం నాయకుడు నర్ర సోమన్న, శివరాత్రి వెంకటేష్, శివరాత్రి స్వర్ణ, వనం సోమేశ్వర్, గాదరి శోభ, జిలుకర శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమగ్ర వేతన చట్టం తీసుకురావాలి

తొర్రూరు: వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టం తీసుకురావాలని ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. ఈ మేరకు ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయ సిబ్బందికి అందించారు. కార్యక్రమంలో సంఘ డివిజన్ ప్రధాన కార్యదర్శి సెగ్యం యాకయ్య, నాయకులు వెంకటయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలి

తొర్రూరు: పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. ఈ మేరకు మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలో ఆర్డీఓ నర్సింగరావుకు వినతిపత్రం సమర్పించారు.

శ్రీనివాస్‌కు డాక్టరేట్

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ విభాగం పరిశోధకుడు మాశం శ్రీనివాస్‌కు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. క్యాస్ట్ లీడర్‌షిప్ అండ్ పాలిటిక్స్ ఇన్ తెలంగాణ స్టేట్ – ఏ స్టడీ షెడ్యూల్డ్ క్యాస్ట్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ నర్సింహాచారి తెలిపారు. ఆ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ హరిప్రసాద్ పర్యవేక్షణలో శ్రీనివాస్ తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



లింగాలఘణపురం: మాట్లాడుతున్న నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి



బచ్చన్నపేట: డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తున్న ఎస్సై సతీష్‌కుమార్

లింగాలఘణపురం: విద్యార్థులు మాదకద్రవ్యాల జోలికి పోకుండా మంచి జీవితాన్ని పొందాలని నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట మానవహారంగా ఏర్పడి మాదకద్రవాల నిర్మూలకు సహకరిస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ హెడ్మాస్టర్ విద్యారాణి, ఉపాధ్యాయులు శ్రీనివాసురావు, రాములు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో..

జనగామ రూరల్: అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పట్టణంలోని ఏబీవీ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు అవగాహన ర్యాలీ చేపట్టారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.నర్సయ్య మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. కళాశాల ఏఓ సులేమాన్, వైస్ ప్రిన్సిపాల్ కలువక శ్రీనివాస్, రవి ప్రసాద్, ఎస్.రాజేశ్ కుమార్, వెంకట రెడ్డి, పి.శైలజ, కళ్యాణి, అనగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



దేవరుప్పులలో..

మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం..

దేవరుప్పుల: అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతోపాటు సింగరాజుపల్లి, ధర్మాపురం, కోలుకొండ తదితర గ్రామాల్లో ఉన్నత పాఠశాల విద్యార్థులచే అవగాహన ర్యాలీతోపాటు సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాలైన గంజాయి, గుట్కా వినియోగంతో కలిగే అనర్థాలపై ప్లకార్డులతో ప్రదర్శన చేస్తూ నినదించారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు విష్ణువర్ధన్ రెడ్డి, సుచిత్ర ఆనంద్, శివాజీ, విష్ణు, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జనగామ రూరల్: ర్యాలీలో పాల్గొన్న అధ్యాపకులు

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: యువత మాదకద్రవ్యాలకు అలవాటుపడి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని ఎస్సై కంకల సతీష్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా డ్రగ్స్‌పై యువతకు అవగాహన కలిగించారు. కానిస్టేబుళ్లు రాజు, నర్సిరెడ్డి, జమాల్, అనిల్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు అంబేడ్కర్



మాట్లాడుతున్న కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి

జనగామ రూరల్: అన్ని వర్గాలకు అంబేడ్కర్ ఆదర్శప్రాయుడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గానుపహాడ్ గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. అంబేడ్కర్ ఆశయాలను నెరవేర్చే దిశగా యువత పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ విగ్రహ దాత బండిరాజుల తిరుపతమ్మశంకరయ్య, డాక్టర్ రాజమౌళి, సర్వల నర్సింగరావు, గానుగుపహాడ్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముక్కెర యాదగిరి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, జనగామ పట్టణ అధ్యక్షుడు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, మెడ శ్రీనివాస్, ఆలెటి సిద్దిరాములు, బొట్ల నర్సింగరావు, మాజీ ఎంపీటీసీ తుపాకుల రాములు, చిర్ర హన్మంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘ఎంఆర్‌ఐపై దాడి సరికాదు’



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

జనగామ: మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ ఎంఆర్‌ఐపై దాడి సరికాదని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని తహసీల్‌లో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఆర్‌ఐపై సస్పెన్షన్ ఎత్తివేయాలని, అలాగే విధుల నిర్వాహణ సమయం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



చిల్పూరు: ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు



దేవరుప్పుల: బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న కృష్ణమూర్తి

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన మాచర్ల సాయికుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, బుధవారం తోటి మిత్రులు, పూర్వ విద్యార్థులు మృతుడి తల్లిదండ్రులు రమేష్–కోమళలకు రూ. 21 వేల సాయం అందజేశారు. అదే విధంగా మాజీ సర్పంచ్‌లు మామిడాల లింగారెడ్డి, తాళ్లపల్లి సమ్మయ్యలు బాధిత కుటుంబానికి ఆర్థికసాయం చేశారు.

ధర్మగడ్డతండాలో..

దేవరుప్పుల: మండలంలోని ధర్మగడ్డతండాకు చెందిన కాంగ్రెస్ నాయకుడు మూడు శంకర్ ఇటీవల మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు, పీఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. కామారెడ్డి గూడెం ఎంపీటీసీ మహ్మద్ జాకీర్, రెడ్డి రాజుల రమేష్, తోటకూరి రమేష్, మాసంపల్లి మహేందర్, బట్ట యాదగిరి, శ్రీను, అంజయ్య, పార్టీ గ్రామ అధ్యక్షుడు భూక్యా యాదన్న, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు అనిల్ కుమార్, ఉప్పుల ప్రకాశ్, గూగులోత్ ఆంజనేయులు, నల్ల యాదగిరి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పెంటయ్య త్యాగం వృథా కాదు

జనగామ: అమరుడు ఆకుల పెంటయ్య త్యాగం వృథా కాదని, ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమని సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పెంటయ్య 12వ వర్ధంతి సభ నేడు (గురువారం) ఉదయం 12 గంటలకు పట్టణంలోని గ్రెయిన్ మార్కెట్ మొదటి గేట్ దగ్గర నిర్వహించనున్నట్లు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, హమాలీలు, శ్రేయోభిలాషులు, తదితరులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

రికార్డులు సక్రమంగా నిర్వహించాలి



పిల్లల బరువు చూస్తున్న ఎంపీడీఓ రఘురామకృష్ణ

బచ్చన్నపేట: అంగన్‌వాడీ కేంద్రాల్లోని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి బుధవారం అంగన్ వాడీ కేంద్రాల తనిఖీలో భాగంగా రికార్డులను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎంత మంది పిల్లలు, గర్భిణులు, బాలింతలు ఉన్నారో రికార్డుల్లో చూశారు. ప్రతీ నెల ఎంత స్టాక్ వస్తుంది, పిల్లల హాజరు శాతం, గుడ్ల సరఫరా, పౌష్టికాహారం అందిస్తున్నారా తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధతతో పని చేస్తే గుర్తింపు..

ఉద్యోగి నిబద్ధతతో పని చేసినప్పుడే గుర్తింపు లభిస్తుందని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని కొడవటూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు చెన్నమాధవుని శరత్కళాదేవి పదవీ విరమణ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని అన్నారు. హెచ్‌ఎం బాలమల్లయ్య, ఏఎంఓ శ్రీనివాస్, ఎస్‌ఓ నర్సింహ్మారావు, ఎంఎన్‌ఓ మూర్తి, పాఠశాల చైర్మన్ నిర్మల, ఉపాధ్యాయులు యాదగిరి, శ్రీనివాస్, సంఘాల బాధ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూల్ బస్సుల ఫిట్‌నెస్ తనిఖీలు చేపట్టాలి



మండల నోడల్ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న చిరంజీవి

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ప్రైవేట్ పాఠశాలలకు చెందిన బస్సుల ఫిట్‌నెస్‌పై తనిఖీలు చేపట్టాలని బీఆర్‌ఎస్‌వీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ లకావత్ చిరంజీవి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఘన్‌పూర్‌లో విద్యాశాఖ మండల నోడల్ అధికారి కొమురయ్యకు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు భద్రతా ప్రమాణాలు పాటించడం లేదన్నారు. ఫిట్‌నెస్ లేని బస్సులు నడుపుతున్నారని, ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు తనిఖీలు నిర్వహించి నిబంధనలు పాటించని యాజమాన్యాలపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గోరంటల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల బంద్ ప్రశాంతం



యూపీఎస్ వద్ద ఏబీవీపీ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ బడుల్లో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్టేషన్ ఘన్‌పూర్‌లో బుధవారం చేపట్టిన పాఠశాలల బంద్ ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ మండల కన్వీనర్ పసునూరి సందీప్‌కుమార్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని, ప్రభుత్వాలు, పాలకులు మారినా విద్యారంగ సమస్యల్ని పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై పాలకులు, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి వాటిని పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు గోనెల రాజు, భరద్వాజ్, ప్రణయ్, నవీన్‌కుమార్, ప్రకాష్, సుభాష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

స్థలం కాపాడాలని తహసీల్దార్‌కు వినతి



తహసీల్దార్ సరస్వతికి వినతిపత్రం అందజేస్తున్న గ్రామైఖ్య సంఘం సభ్యులు

చిల్పూరు: మండలంలోని కృష్ణాజీగూడెంలో మహిళా సంఘం భవనం కోసం కేటాయించిన స్థలంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను నిలిపివేయాలని బీఆర్‌ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ కొరిపెల్లి రాజహంస, బీజేపీ, కాంగ్రెస్‌గ్రామ శాఖ అధ్యక్షులు సాదం ఆటో బీమయ్య, సాదం రాజేందర్‌లు కోరారు. ఈ మేరకు వారు బుధవారం గ్రామ మహిళా సంఘాల సభ్యులతో కలిసి తహసీల్దార్ సరస్వతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సరస్వతి మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని అన్నారు. ఈ విషయంపై డీటీ విమల, ఆర్‌ఐ శ్రీనివాస్‌లతో విచారణ చేపట్టి మహిళా సంఘానికి స్థలం అప్పగిస్తామన్నారు. పుట్ట రాజశేఖర్ రెడ్డి, సాదం లింగయ్య, సీసీ కోతి మాధవి, వడ్లకొండ రజిత, సాదం శైలజ, సాదం శ్రవణి, సాదం సరిత, రాణి, స్వరూప, మల్లేషం, రాజమోహన్, రవీందర్, వడ్లకొండ యాదగిరి, గద్దకుమార్ పాల్గొన్నారు.

పార్లమెంట్ ముట్టడికి తరలిన యూత్ నాయకులు



ఢిల్లీకి వెళ్లే ముందు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డితో యూత్ కాంగ్రెస్ నాయకులు

కొడకండ్ల: నీట్ పరీక్ష పత్రాల లీకేజీకి నిరసనగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ పిలుపు మేరకు గురువారం పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనేందుకు యువజన కాంగ్రెస్ నాయకులు బుధవారం తరలివెళ్లారు. మొదట నియోజకవర్గ అధ్యక్షుడు ధరావత్ రాజేష్‌నాయక్ ఆధ్వర్యంలో నాయకులు ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డిలను కలిసి ఢిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా రాజేష్‌నాయక్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీతో లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో బీజేపీ ప్రభుత్వం చెలగాటం ఆడిందని అన్నారు. నాయకులు మాదాసు హరీష్‌గౌడ్, బీసు హరికృష్ణ, ప్రవీణ్, యాకేష్‌యాదవ్, అభిరామ్‌లు ఉన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం



ప్రసాద్‌శర్మను సన్మానిస్తున్న భక్తులు

పాలకుర్తి టౌన్: న్యూఢిల్లీలో ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రో ఎక్సలెన్సు అవార్డు అందుకున్న దేవరుప్పుల చండీపరమేశ్వరి పీఠాధిపతి డాక్టర్ అవసరాల ప్రసాద్ శర్మ సిద్ధాంతిని బుధవారం మండల కేంద్రంలో పలువురు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌శర్మ జ్యోతిష్య భీష్మ బిరుదు పొందిన సందర్భాన్ని పురస్కరించుకుని చండీపరమేశ్వరి పీఠం కార్యాలయంలో భక్తులు, బంధువులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తాళ్లపల్లి రత్నాకర్, రమేశ్, చిలుకమారి సోమేశ్వర్, వరప్రసాద్, భాస్కర్ మూర్తి, కె. కుమార్, బి. కుమార్, ముత్తోజు రాజు, పొన్నాల శోభన్ తదితరులు పాల్గొన్నారు.

డీసీపీని కలిసిన గిరిజన సంఘం నాయకులు



డీసీపీని సన్మానిస్తున్న నాయకులు

రఘునాథపల్లి: నూతనంగా బాధ్యతలు చేపట్టిన జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్‌ను బుధవారం గిరిజన సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని కుసుంబాయితండా గ్రామానికి చెందిన జిల్లా గిరిజన సంఘం నాయకులు కొర్ర రాజేందర్ నాయక్ సహచర గిరిజనులతో జిల్లా కేంద్రంలోని వెస్ట్‌జోన్ డీసీపీ కార్యాలయంలో డీసీపీని కలిసి పుష్పగుచ్చాలు, శాలువాలతో అభినందించారు. డీసీపీని కలిసిన వారిలో జిల్లా గిరిజన సంఘం నాయకులు కిరణ్‌నాయక్, ధర్మ భిక్షం ఉన్నారు.

ధరల నియంత్రణలో కేంద్రం విఫలం



మడికొండలో నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు, కార్యకర్తలు

మడికొండ: పెరుగుతున్న నిత్యావసర ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందని సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి విమర్శించారు. మడికొండలోని ఖండాల దాబా హోటల్ వద్ద పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని బీజేపీ నాయకులు చెప్పిన హామీలు నీటి మూటలయ్యాయని ధ్వజమెత్తారు. నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. పెరిగిన ధరలను తగ్గించకపోతే ప్రజల ఆగ్రహానికి కేంద్రం గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, కాజీపేట మండల కార్యదర్శి మునిగాల భిక్షపతి, రాసమల్ల దీన, కొట్టపాక రవి, రాజమణి, సుమన్, స్వరూప, ఐలయ్య, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతుల్లో పంటలు సాగుచేయాలి

తొర్రూరు: ఆధునిక పద్ధతుల్లో పంటలు సాగు చేయాలని సమున్నతి వ్యవసాయ సహకార సంస్థ బాధ్యుడు మెండు శ్రీనివాస్ తెలిపారు. తొర్రూరు రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో మండలంలోని మాటేడు గ్రామంలో బుధవారం వ్యవసాయ విధానాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ తిరుపతిరెడ్డి, ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ మంగళపల్లి కృష్ణమూర్తి, వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ మంత్రిని నియమించాలి



కేడీసీ వద్ద నిరసన తెలుపుతున్న స్వేరో స్టూడెంట్స్ యూనియన్ బాధ్యులు

విద్యారణ్యపురి: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరునెలలు గడుస్తున్నా విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం శోచనీయమని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్ డిమాండ్ చేశారు. పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ స్వేరో స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా రోడ్డుపై బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు ఇప్పటి వరకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయలేదని ఆరోపించారు. కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ బాధ్యులు రాజు, శివకుమార్, రజనీ, మహేష్ పాల్గొన్నారు.

వర్షాలు కురువాలని వరదపాశం



పాశం బండపై ప్రసాదాన్ని నాకుతున్న యువకులు

వర్షాలు కురువాలని కోరుతూ స్టేషన్‌ఘన్‌పూర్ మండలం రాఘవాపూర్ గ్రామస్తులు బుధవారం రాఘవాపూర్, మీదికొండ గ్రామాల శివారులోని రెండు గ్రామాల మధ్య గుట్టల సమీపంలో ఉన్న గండి పోతరాజు దేవాలయంలో పూజలు చేశారు. గుట్టపై ఉన్న బండపై వరదపాశం నాకారు.

– స్టేషన్‌ఘన్‌పూర్